keratam.in www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

బుధవారం 01, ఫిబ్రవరి 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## పార్లమెంట్ నూతన భవనానికి..

# అంబేద్కర్ పేరు పెట్టాలి

3వ పేజీలో..



## ఉచిత విద్యుత్‌పై బహిరంగ చర్చకు..

# సిద్ధమా..?

**నీ 40ఎకరాల మామిడి తోటకు ఉచిత విద్యుత్ అందడం లేదా..?**

**నిరూపించడానికి నేను సిద్ధం.. బహిరంగ చర్చకు మీరు సిద్ధమా..?**

- రాజకీయాలను కలుషితం చేస్తూ.. ధన రాజకీయాలను ప్రోత్సహిస్తున్న పొంగులేటి..
- రానున్న రోజుల్లో జిల్లా ప్రజలే బుద్ధి చెబుతారు
- బీఆర్ఎస్ ద్వారా ఆర్థికంగా లబ్ధి పొంది.. పార్టీ అభ్యర్థుల ఓటమికి కారణమయ్యావు
- పొంగులేటిపై బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఫైర్



(వనం నాగయ్య-కెరటం న్యూస్) :

**తెలంగాణ రాష్ట్ర సాధకుడు,** సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, చేపట్టిన సంక్షేమ పథకాల కారణంగానే వివిధ పార్టీల నుంచి అనేక మంది బీఆర్ఎస్ లో చేరారని, అంతేగానీ తన వల్లే ఖమ్మం జిల్లాలో చేరికలు జరిగాయని, పార్టీ పటిష్ఠంగా మారిందని పొంగులేటి అనడం విడ్డూరంగా ఉన్నదని జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాత మధు అన్నారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పొంగులేటి ఎంపీగా ఒక్కసారి కూడా యాధృచ్చికంగా మాత్రమే గెలిచాడని సెటైర్ వేశాడు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన స్థాయి కంటే ఎక్కువగా ఊహించుకుంటున్నాడని, రాజకీయ పరిపక్వత లేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నడని తాతా మధు దుయ్యబట్టాడు. ఉమ్మడి జిల్లాలోని నియోజకవర్గాల్లో ఆత్మీయ సమ్మేళనాల పేరిట పినపాక, ఇల్లెందు, మధిరలో సమావేశాలు నిర్వహించి పార్టీకి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న క్రమంలో జిల్లా ప్రజలకు, బీఆర్ఎస్ శ్రేణులకు స్పష్టత ఇస్తున్ననాని తాతా మధు తెలిపాడు.

**నీ తోటకు కరెంటు రావడం లేదా?**

కల్లూరు మండలం మిగతా 2లో..

## 'కంటి వెలుగు'ను సద్వినియోగం

# చేసుకోవాలి

**'కంటి వెలుగు' శిబిరాన్ని సందర్శించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి టీ.శ్రీనివాసరావు, కలెక్టర్ వీపీ.గౌతమ్**

(ఖమ్మం-కెరటం న్యూస్):

న్యాయమూర్తులు, న్యాయవాదులు, సిబ్బంది కంటి పరీక్షల సౌకర్యార్థం జిల్లా కోర్టు సముదాయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి. శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి మంగళవారం సందర్శించారు. కంటివెలుగు శిబిరంలో ప్రధాన న్యాయ మూర్తి కంటి పరీక్షలు చేయించుకున్నారు. అంధత్వ నివారణ చర్యల కై ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు పథకంను జిల్లా ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోవాలని ప్రధాన న్యాయ మూర్తి ప్రజలకు తెలిపారు. మిగతా 2లో..



## పోడు భూముల పట్టాల జారీకి

# చర్యలు తీసుకోవాలి



కలెక్టర్ వీపీ.గౌతమ్



(ఖమ్మం-కెరటం న్యూస్):

పోడు భూముల పట్టాల జారీకి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్, జిల్లా స్థాయి అటవీ హక్కుల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఏజెన్సీ ప్రాంతాల్లో పోడు భూముల సమస్యలకు పరిష్కారం లభించనుందన్నారు. పోడు భూముల్లో సాగు చేస్తున్న వారి నుండి దరఖాస్తులు స్వీకరించి, క్షేత్ర స్థాయిలో పరిశీలనలు చేసి, గ్రామ సభలు తదితర పకడ్బందీ కార్యాచరణ చేసి, అర్హులైన వారికి పట్టాల పంపిణీకి మిగతా 2లో..

# ఉచిత విద్యుత్‌పై బహిరంగ చర్చకు.. సిద్ధమా..?



(మొదటిపేజీ తరువాయి..)

నారాయణపురం గ్రామంలో నీకు ఉన్న 40 ఎకరాల మామిడి తోటకు ప్రభుత్వం ఇచ్చే ఉచిత కరెంటు నీవు వాడుకోవడం లేదా? కోట్ల రూపాయలకు అధిపతి వైన నీవు ఒక్కపైసా అయినా కరెంట్ బిల్లు కడుతున్నావా? కరెంటు వస్తుందా? లేదా? అన్న విషయమై నేను కల్లూరు వస్తా.. వెళ్దామా ? అంటూ తాత మధు బహిరంగ సవాల్ విసిరాడు. అనేక వేదికలమీద 24 గంటలు కరెంటు ఇస్తున్న మహానుభావుడు అని కేసీఆర్ ని పొగిడిన నీవు.. ఈ రోజు విమర్శించడంలో అర్థం లేదని విలేకరుల సమావేశంలో పొంగులేటి మాటలను తాతా మధు ఆధారాలతో సహా చూపించాడు. కాంగ్రెస్, టీడీపీ, వైఎస్ఆర్ సీపీ, బీఆర్ఎస్ లలో రాజకీయ పబ్బం గడుపుకుని, ఇప్పుడు పొంగులేటి పక్కచూపులు చూస్తున్నాడని తాతా మధు దుయ్యబట్టాడు. పొంగులేటికి రాజకీయ స్టెబిలిటీ లేదని, డబ్బుతోటి దేన్నయినా కొనవచ్చనే ఆలోచనలో ఉన్నాడని విమర్శించాడు. ధన రాజకీయాన్ని ప్రోత్సహిస్తూ.. జిల్లా రాజకీయాలను పొంగులేటి కలుషితం చేశాడని మధు ఆరోపించారు.

**షర్మిల-బండి సంజయ్ మాటలు వల్లేవేస్తున్న పొంగులేటి**

పొంగులేటి మాటలు, వ్యవహారశైలి బీజేపీ వైఎస్ఆర్ టీపీ పార్టీతో ఉన్న లోపాయికారి అక్రమ ఒప్పందాలు, సంబంధాలను వెల్లడిస్తున్నాయి. అంటూ వ్యాఖ్యానించారు.బండి సంజయ్, షర్మిల మాటలు, నీ మాటలు ఒకే తీరుగా ఉంటున్నాయని, అందుకే బీఆర్ఎస్ పై విమర్శలు చేస్తున్నావని తాతా మధు అన్నారు. నియోజకవర్గాల్లో తిరగాలంటే పాస్ పోర్టు, విసా కావాలా? అని పొంగులేటి మాట్లాడుతున్నాడు.. షర్మిల లాగా పొంగులేటి కూడా మాట్లాడుతున్నాడు. ఇద్దరు కుమ్మక్కు అయి బీఆర్ఎస్ పై విమర్శలు చేస్తున్నారని. వ్యక్తిగత స్వార్థం కోసం పార్టీకి నష్టం చేశావని, 'నచ్చితే గెలిపిస్తా.. నచ్చక పోతే ఓడిస్తా' అనే పాలసీని పెట్టుకుని పార్టీకి చాలా నష్టం చేశావని, వివిధ ఎన్నికల్లో అనేక మంది అభ్యర్థుల ఓటమికి ప్రత్యక్ష కారణం పొంగులేటి అని తాతా మధు ధ్వజమెత్తాడు. 2018 అసెంబ్లీ ఎన్నికలలో ఆయన అభ్యర్థులకు టికెట్లు ఇచ్చినా ఎందుకు గెలువలేదని? వారి ఓటమికి ఎవరు కారణమని మధు ప్రశ్నించాడు.

**ఆధారాలతో ముందుకు వస్తాం..**

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన వ్యక్తిగత లబ్ధి కోసం పార్టీలో చేరాడని, పార్టీ నుంచి వ్యక్తిగతంగా అనేక రకాలుగా లబ్ధి పొందాడని తాత మధు అన్నాడు. సమయం వచ్చినప్పుడు అన్ని ఆధారాలతో బహిర్గతం చేస్తామని చెప్పాడు. 2014 కు ముందు నీ ఆర్థిక స్థితి ఏంటి? ఇప్పుడు ఏంటి? బీఆర్ఎస్ అభ్యర్థులకు వ్యతిరేకంగా మిగతావారికి డబ్బు సహాయం చేయడం, మాట సహాయం చేయడం పొంగులేటి పరిపాటిగా మారిందని, ఈ క్రమంలోనే పార్టీ తనకు అన్యాయం చేసిందని గగ్గోలు పెడుతున్నాడని తాతా మండిపడ్డారు. పార్టీ అధిష్టానం నీ కుట్రలను అర్థం చేసుకున్నదని, జిల్లా నాయకత్వం నీ కుట్రలకు వ్యతిరేకంగా కలిసికట్టుగా ఉన్నామని తాతా మధు పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలో వారి వెంట మధిర ఇంచార్జ్ జెడ్పి చైర్మన్ కమల్ రాజు, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, నగర మేయర్ నీరజ, రాష్ట్ర విత్తన అభివృద్ధి చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, జిల్లా రైతు సమన్వయ అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వర్లు, సిటీ సెంట్రల్ లైబ్రరీ చైర్మన్ మహమ్మద్ అశ్రిఫ్, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఖమర్, కార్పొరేటర్లు కమ్మర్తపు మురళి, రాపర్తి శరత్, మలిదశ తెలంగాణ ఉద్యమకారులు గుండ్లపల్లి శేషు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూముల పట్టాల జారీకి చర్యలు తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి..)

చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. పోడు భూములకు సంబంధించి జిల్లాలో 10 మండలాలకు చెందిన 94 గ్రామ పంచాయతీ ల్లోని 132 ఆవాసాల నుండి దరఖాస్తులు అందినట్లు తెలిపారు. షెడ్యూల్ తెగలకు సంబంధించి 9,507 దరఖాస్తులు 25,515 ఎకరాల్లో హక్కు పత్రాల కొరకు రాగా, ఇతరుల నుండి 8,980 దరఖాస్తులు 17,678 ఎకరాలు, మొత్తంగా 18,487 దరఖాస్తులు 43,193 ఎకరాల్లో హక్కు పత్రాల కొరకు వచ్చాయన్నారు. క్షేత్ర స్థాయిలో సర్వే, విచారణ అనంతరం గ్రామ సభలు నిర్వహించి, తీర్మాణం చేపట్టి, అట్టి తీర్మానాలు డివిజన్ స్థాయిలో ఎస్డిఎల్సి పంపుట, అక్కడ ఆమోదం తదుపరి, జిల్లా స్థాయిలో జిల్లా స్థాయి అటవీ హక్కుల కమిటీకి సిఫారసు చేయుట జరుగునని ఆయన అన్నారు. షెడ్యూల్ తెగలకు సంబంధించి 6,795 దరఖాస్తులు, 13,560 ఎకరాలపై, అదనపు ప్యాచుల కొరకు 2,588 దరఖాస్తులు 2,074.23 ఎకరాలకు గ్రామ సభ నిర్ణయాలు పూర్తయ్యాయన్నారు. డివిజన్ స్థాయి కమిటీచే 3,249 దర్ఖాస్తులకు గాను 4,232.15 ఎకరాలకు సిఫారసు అయినట్లు ఆయన తెలిపారు. జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో డివిజన్ స్థాయి కమిటీచే సిఫారసు అయిన దరఖాస్తులపై చర్చించి, సభ్యుల అభిప్రాయాలను నమోదుచేశారు. అభ్యంతరాలుంటే పరిశీలించి, ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూలంకషంగా ఆలోచించి మంచి నిర్ణయం తీసుకుందని కలెక్టర్ అన్నారు.

సమావేశంలో భద్రాచలం ఐటీడీఏ పీవో గౌతమ్ పోట్రూ మాట్లాడుతూ, ఎస్డిఎల్సీచే సిఫారసు చేయబడిన దరఖాస్తులకు సంబంధించి జిల్లా స్థాయి అటవీ హక్కుల కమిటీలో చర్చించినట్లు తెలిపారు. డివిజన్ స్థాయి కమిటీచే, కల్లూరు రెవిన్యూ డివిజన్ పరిధిలో 22 ఆవాసాల నుండి 684 దర్ఖాస్తులకు సంబంధించి 693.48 ఎకరాలు, ఖమ్మం డివిజన్ పరిధిలో 83 ఆవాసాల నుండి 3,249 దరఖాస్తులకు సంబంధించి 4,232.15 ఎకరాల్లో హక్కు పత్రాలకు సిఫారసు అయినట్లు తెలిపారు. మిగులు ఆవాసాలకు సంబంధించి డివిజన్ స్థాయి కమిటీ సమావేశాలు చేపట్టి, తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పట్టాల జారీకి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ఆర్డీవో లు రవీంద్రనాథ్, సూర్యనారాయణ, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కృష్ణ నాయక్, ఎడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డు శ్రీనివాసులు, అటవీ అభివృద్ధి అధికారులు ప్రకాష్ రావు, మంజుల, ఎఫ్ఆర్వో రాధిక, రఘునాథపాలెం, సింగరేణి, ఏన్కూరు జెడ్పిటిసి లు మాలోతు ప్రియాంక, వాంకుడొతు జగన్, బానోతు బుజ్జి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'కంటి వెలుగు'ను సద్వినియోగంచేసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి..)

ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు ఎన్. సంతోష్ కుమార్, మహమ్మద్ అబ్దుల్ జావేద్ పాషా, కె. ఆశారాణి, ఎన్. శాంతి సోని, పి. మౌనిక, ఆర్. శాంతి లత, జిల్లా కోర్టు ముఖ్య పరిపాలనాధికారి సూర్యనారాయణ, నాజర్ కె. రాధేశ్యామ్, సాంకేతిక అధికారి ఎస్. ఓంకార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. మాలతీ, డా. నంద్యాల బాలకృష్ణ, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'మన బస్తీ-మన బడి' పనులు పరిశీలించిన కలెక్టర్ వీపీ.గౌతమ్..

(ఖమ్మం-కెరటం న్యూస్) :

మన బస్తీ-మనబడి కార్యక్రమంలో అభివృద్ధి పనులు పూర్తి చేసి, పునఃప్రారంభానికి సిద్ధంగా ఉన్న పాఠశాలలను మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక శాంతి నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులు, మామిళ్ళ గూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో అభివృద్ధి పర్చిన పెయింటింగ్, కిచెన్ షెడ్స్, తరగతి గదులు, డైనింగాల్, టాయిలెట్స్ ను ఆయన పరిశీలించారు. కలెక్టర్ వెంట స్థానిక అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, మున్సిపల్ ఇఇ కృష్ణలాల్, డిఇ స్వరూపరాణి, శాంతినగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణకుమారి, మామిళ్ళగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. శాంత, మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసరావు, సెక్టార్ ఆఫీసర్ రామకృష్ణ తదితరులు ఉన్నారు.







## పార్లమెంట్ నూతన భవనానికి..

# అంబేద్కర్ పేరు పెట్టాలి

తెలంగాణకు చేసింది శూన్యం

కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ దేశానికే తలమానికం

రాష్ట్రపతి ప్రసంగం మమ అనిపించారు

అఖిల పక్ష సమావేశంలో లేవనెత్తిన

అంశాల ఊసే లేదు

అఖిల పక్ష సమావేశంలో అడిగింది చేయలేదు

చేయకుంటే ఉపేక్షించేది లేదు

రైతులపై పెట్టిన కేసులు ఎత్తేయాలి

అన్ని అంశాలను పార్లమెంట్ లో ప్రస్తావిస్తాం

కేంద్రం తీరుపై బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత నామ నాగేశ్వరరావు ఫైర్



**న్యూఢిల్లీ, కెరటం న్యూస్**

భారత నూతన పార్లమెంట్ భవనానికి ఆ మహానుభావుడు బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని తాము అఖిల పక్ష సమావేశం లో కోరామని, కానీ రాష్ట్రపతి ప్రసంగంలో ఆ సంగతి మరిచారని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు కేంద్రం తీరుపై మండిపడ్డారు. మంగళవారం బీఆర్ఎస్ రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించిన సందర్భంగా ఎంపీ నామ విలేకరులతో మాట్లాడుతూ కేంద్రం తీరుపై పెద్ద ఎత్తున ధ్వజమెత్తారు .పార్లమెంట్ నూతన భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని నామ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. తాము చేసిందే చెబుతాం.. చెప్పేదే చేస్తాం.. తెలంగాణ అసెంబ్లీకి బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టాం..అలాగే పార్లమెంట్ నూతన భవనానికి కూడా ఆ మహానాయకుడు బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టి, కేంద్రం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని నామ డిమాండ్ చేశారు. ప్రభుత్వం తెలంగాణాకు చేసేందేమీ లేదు.. పైగా తెలంగాణ పథకాలను కేంద్రం కాపీ కొడుతుంటే. మా నాయకుడు కేసీఆర్ సొంత నిధులతో రాష్ట్రాన్ని అద్భుతంగా అన్ని విధాలా అభివృద్ధి చేసి, తెలంగాణాను దేశానికే తలమానికంగా చేశారని . రాష్ట్రపతి ప్రసంగంలో తెలంగాణ అభివృద్ధి గురించి కానీ, రైతుల ప్రయోజనాలు గురించి కానీ ఎక్కడా ప్రస్తావించకుండా మమ అనిపించారని ఫైర్ అయ్యారు. ఈనాడు దేశం గర్వించే విధంగా తెలంగాణలో అభివృద్ధి పథకాలు అమలు జరుగుతున్నాయని,కేంద్రం ఏ ఒక్క పథకానికి పైసా ఇవ్వకపోయినా మా నాయకుడు కేసీఆర్ సొంత నిధులు వెచ్చించి, అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. అఖిలపక్ష సమావేశంలో బీఆర్ఎస్ గా తాము లేవనెత్తిన ఏ ఒక్క అంశాన్ని రాష్ట్రపతి ప్రసంగంలోప్రస్తావించకపోవడం కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ, నిరంకుశ వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. తాము లేవనెత్తిన రిజర్వేషన్ బిల్లు పాస్ గురించి కూడా రాష్ట్రపతి ప్రసంగంలో ఎక్కడా లేదన్నారు. ఇక రైతుల గురించి కూడా పైపైన మాట్లాడారు. అసలు విషయం ఊసే లేదు... తాము అఖిలపక్ష సమా వేశంలో అడిగిన విధంగా రైతు పండించిన ప్రతి పంటకు కనీస మద్దతు ధరచట్ట బద్ధత కల్పించడంతో పాటు రైతు చట్టాల నిరసన సందర్భంగా రైతులపై నమోదు చేసిన అన్ని రకాల కేసులను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశామని, కానీ రాష్ట్రపతి ప్రసంగంలో ఎక్కడా ఆ ఊసే లేదని అన్నారు.ఇక కేంద్రానికి ఇరిగేషన్ గురించి మాట్లాడే నైతికహక్కే లేదు.. ఈ 8 ఎండ్ల కాలంలో మా నాయకుడు కేసీఆర్ ఇరిగేషన్ సర్వతోముఖాభివృద్ధికి సొంత నిధులు వెచ్చించారు.. ప్రాజెక్టులు కట్టారు.. ప్రతి ఎకరాకు సాగు నీరందిస్తున్నారు.. పండించిన ప్రతి పంటకు కనీస మద్దతు ధర ఇచ్చారు.. నాయకుడంటే అలా ఉండాలి.. కేంద్రం మాదిరి కల్లబొల్లి కబుర్లు చెప్పడం కాదని నామ కేంద్రం చిత్తశుద్ధిపై మండిపడ్డారు. ఇంటింటికి తాగు నీరిచ్చామంటున్నారు.. ఎక్కడ.. ఎవరు, ఎప్పుడు ఇచ్చారో ప్రజలకు తెలియంది కాదు.. తెలంగాణలో మిషన్ భగిరధ ద్వారా ఇంటింటికి స్వచ్ఛమైన తాగు నీరందించిన ఘనత మా నాయకుడు కేసీఆర్ కే దక్కుతుందని నామ స్పష్టంచేశారు. తాము అమలు చేసిన పథకాలనే తిరగమరగేసి కాపీ కొట్టి, అమలు చేసుకుంటూ ఏదో గొప్పలు చెప్పుకుంటున్న కేంద్రం దుర్నీతి ప్రజలకు తెలియంది కాదని నామ పేర్కొన్నారు.దేశ వ్యాప్తంగా రైతు బంధు అమలు చేయాలని కోరినా రాష్ట్రపతి ప్రసంగంలో ఎక్కడా ప్రస్తావించలేదని అన్నారు. తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వకపోయినా కేసీఆర్ బడుగు, బలహీన వర్గాలను దృష్టిలో ఉంచుకుని,సొంతంగా నిధులు వెచ్చించి రాష్ట్రంలో ప్రతి జిల్లాకో మెడికల్ కాలేజీ ఏర్పాటుచేసి, విద్య, వైద్య రంగాన్ని దేశంలోనే అగ్రగామిగా చేశారని అన్నారు. యాస్ప్రేషన్ జిల్లాలైన ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు పైసా నిధులు ఇవ్వకపోయినా కేసీఆర్ నేతృత్వంలో గణనీయమైన ప్రగతిని సాధిస్తున్నామని నామ చెప్పారు. విభజన హామీలు తుంగలో తొక్కారని అన్నారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణకు సంబంధించిన అన్ని అంశాలపైన లేవనెత్తి, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను పెద్ద ఎత్తున ఎండగడతామని నామ మరోసారి స్పష్టం చేశారు. నిరుద్యోగం, ధరలు పెరుగుదల, మహిళా రిజర్వేషన్ బిల్లు, రైతులకు కనీస మద్దతు ధరకు చట్టబద్దత, రైతుల ఆదాయం రెట్టింపు తదితర అన్ని అంశాలను పార్లమెంట్ సమావేశాల్లో ప్రస్తావించి, కేంద్రం బండారాన్ని దేశ ప్రజలముందు ఉంచుతామని, ఈ విషయంలో కేంద్రాన్ని వదిలే ప్రసక్తేలేదని నామ స్పష్టంచేశారు. విలేకరుల సమావేశంలో పార్లమెంటరీ నాయకులు ( రాజ్యసభ ) కె. కేశవరావు పాల్గొన్నారు.



# ఆకునూరు మురళి అరెస్టు అప్రజాస్వామికం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ప్రభుత్వం పేదల కొరకు కట్టించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళని గత ఐదు సంవత్సరాల నుంచి ఇవ్వకుండా లబ్ధిదారులని ఇబ్బంది పెడుతున్నారని సోషల్ డెమొక్రటిక్ ఫోరం కన్వీనర్ ఆకునూరి మురళి కో కన్వీనర్ పృథ్వీరాజ్ లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని గతంలో కలెక్టర్ కి దరఖాస్తులు ఇచ్చినప్పటికీ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు హామీ ఇచ్చి ఇంతవరకు డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వలేదని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను నిరుపయోగంగా ఉంచి ఇబ్బంది పెడుతున్నారని సోషల్ డెమొక్రటిక్ ఫోరం తరపున ప్రశ్నించినందుకు ఆకునూరు మురళి గారిని అరెస్టు చేసినారు. ప్రజాస్వామ్యంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రశ్నించడమే నేరం అయిపోయింది. ప్రజల హక్కులను విస్మరిస్తూ అక్రమ కేసులను ఉద్యమకారులపై ప్రజా సంఘాల నాయకులపై పెట్టడం బాధాకరం

**మద్దిశెట్టి సామేలు పై పెట్టిన అక్రమ కేసుపై ప్రజాసంఘాల ఆగ్రహం**

మద్దిశెట్టి సామేలు అనే బీసీ, అణగారిన వర్గాల హక్కుల పోరాట నాయకుని సత్తుపల్లి నియోజక వర్గ ఎమ్మెల్యే ఉద్దేశపూర్వకంగా ఆఘమేఘాల మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును నిన్న పెనుబల్లి పోలీసు స్టేషన్ లో నమోదు చేయించినారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఈ విధమైనటువంటి అక్రమ కేసులు అరెస్టులు సర్వసాధారణం అయింది. ఖమ్మం జిల్లాలో న్యాయవాద దంపతులపై జరిగిన ఉద్దేశపూర్వకంగా జరిగిన దాడిలో పాల్గొన్న ప్రధాన నిందితుణ్ణి ఇంతవరకు అరెస్టు చేయలేదు. దీనికోసం లాయర్లు, ప్రజాసంఘాలు దాదాపు నెల రోజులుగా వివిధ రకాలుగా తమ నిరసనను వ్యక్తం చేస్తున్నప్పటికి ఇంతవరకు నిందితుణ్ణి అరెస్టు చేయలేదు కానీ మద్దిశెట్టి సామేలుపై ఉద్దేశపూర్వకంగా ఎటువంటి ఆధారాలు లేకుండా ఆఘమేఘాల మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం లో ప్రభుత్వం ధ్వంధవైఖరిని ప్రదర్శిస్తుంది అని ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక చైర్మన్ కేవీ కృష్ణారావు, కన్వీనర్ గుంతేటి వీరభద్రం , బహుజన నాయకులు, పెరుగు వెంకటరమణ యాదవ్, బానోత్ బద్రూ నాయక్,షేక్ నజీమ, లిక్కీ క్రృష్ణారావు , అబ్దుల్ రెహమాన్, నకిరికంటి సంజీవరావు, రావుల వెంకటేశ్వర్ రావు, దాసరి శ్రీను, రామారావు, ఉపేంద్ర నాయక్, రమ్య, ఐ.నరసింహ రావు, శ్రీనివాస్ రెడ్డి, దిలీప్ , తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం పోలీస్ కమిషనర్‌కి వినతిపత్రం అందజేత



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఐక్యవేదిక నాయకులు పోలీస్ కమిషనర్ ని కలిసి ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ మాకు ఇచ్చిన లెటర్ ను పోలీస్ కమిషనర్ కి ఇవ్వడం జరిగింది ఆ లెటర్లో న్యాయవాద దంపతులపై జరిగిన దాడి లో ప్రధాన ముద్దాయి అయినా కర్నాటి భాను ప్రసాద్ ను వెంటనే అరెస్టు చేయాలని సూచించారు ఈ విషయంపై పోలీస్ కమిషనర్ గారు సానుకూలంగా స్పందించి రెండు మూడు రోజుల్లో నిందుతుణ్ణి అరెస్టు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక జిల్లా చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు గుంతేటి వీరభద్రం బానోత్ బద్రు నాయక్ తెలుగు వెంకటరమణ యాదవ్ నకరికంటి సంజీవరావు ఎస్.కె నజీమా లిక్కి కృష్ణారావు యాదవ్ దాసరి శ్రీనివాస్ రావుల వెంకటేశ్వరరావు ఉపేంద్ర నాయక్ శ్రీనివాస్ రెడ్డి రమ్య గోపాల్ సుమన్ పాల్గొన్నారు.

# హైదరాబాదులో మరో గ్లోబల్ క్యాపబిలిటీ కేంద్రం



**హైదరాబాదులో తన గ్లోబల్ క్యాపబిలిటీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన లైఫ్ సైన్సెస్ దిగ్గజ కంపెనీ శాండోస్**

**మొత్తం 18 వందల మంది ఉద్యోగులు ఈ కేంద్రంలో పని చేయనున్నట్లు తెలిపిన కంపెనీ**

**జీనోమ్ వ్యాలీలో అత్యాధునిక రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ లేబరేటరీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపిన కంపెనీ**

**గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేస్తున్న కంపెనీకి ధన్యవాదాలు తెలిపిన కేటీఆర్**

**లైఫ్ సైన్సెస్ రంగం తమ ప్రభుత్వానికి ప్రాధాన్యత రంగం అని, ఈ రంగం అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపిన కేటీఆర్**

**హైదరాబాద్ ఫార్మాసిటీలో తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని కంపెనీకి విజ్ఞప్తి చేసిన కేటీఆర్, పువ్వాడ**

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

ఫార్మా, గ్లోబల్ క్యాపబిలిటీ క్యాంపస్ కేంద్రం రంగంలో హైదరాబాద్ తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసేలా మరో లైఫ్ సైన్సెస్ దిగ్గజ కంపెనీ శాండోస్ తన గ్లోబల్ క్యాపిబిలిటీ కేంద్రాన్ని హైదరాబాద్ నగరంలో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ కేంద్రం ద్వారా కంపెనీ ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న తన కార్యకలాపాలకు నాలెడ్జ్ సర్వీసెస్ ని అందించనున్నట్లు తెలిపింది. ఈ గ్లోబల్ క్యాపబిలిటీ కేంద్రంలో తొలుత 800 మంది ఉద్యోగులు పనిచేస్తారని, తర్వాత దశలవారీగా వీరి సంఖ్యను 1800కు పెంచనున్నట్లు సంస్థ తెలిపింది.

శాండోస్ కంపెనీ సీఈవో రిచర్డ్ సెయ్ నోర్- రిచర్డ్ సెయ్నోర్ ప్రతినిధి బృందం మంత్రులు కే తారకరామారావు, పువ్వాడ అజయ్ కుమార్ తో ప్రగతిభవన్ లో సమావేశమై ఈ మేరకు తమ గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది.

ఈ సందర్భంగా శాండోస్ కంపెనీ ఇప్పటికే జీనోమ్ వ్యాలీలో ఉన్న తన అత్యాధునిక రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కేంద్రంను మరింత బలోపేతం చేయనున్నట్లు తెలిపింది. తమ సంస్థ రానున్న రోజుల్లో ఆటోమేషన్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించే ప్రపంచ స్థాయి లేబరేటరీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది.

హైదరాబాద్ కేంద్రంగా సాండోస్ కంపెనీ తన గ్లోబల్ క్యాపిబిలిటీ సెంటర్ను ఏర్పాటు చేయడం పట్ల మంత్రి కే తారకరామారావు హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరంలో ఉన్న వ్యాపార అనుకూలత, అద్భుతమైన మానవ వనరుల ఆధారంగా లైఫ్ సైన్సెస్ రంగం మరింతగా వృద్ధి సాధిస్తుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేసిన మంత్రి కేటీఆర్, శాండోస్ కంపెనీ నిర్ణయాన్ని స్వాగతించారు. హైదరాబాద్ నగరంలోనే ఇప్పటికే ప్రపంచ దిగ్గజ సంస్థ నోవార్టిస్ తన రెండవ అతిపెద్ద కార్యాలయాన్ని హైదరాబాదులో కలిగి ఉందని, ఇదే స్థాయిలో సాండోస్ కంపెనీ కూడా హైదరాబాద్ నగరంలో తన కార్యకలాపాలను విస్తరిస్తుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.



ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం లైఫ్ సైన్సెస్ పరిశ్రమకు అందిస్తున్న ప్రోత్సాహాన్ని, ఆ పరిశ్రమ అభివృద్ధి కోసం చేపడుతున్న భవిష్యత్తు ప్రణాళికల పైన కంపెనీ ప్రతినిధి బృందానికి మంత్రి కేటీఆర్ పలు వివరాలు అందజేశారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న హైదరాబాద్ ఫార్మసిటీ గురించి వివ రాలు అందజేసిన కేటీఆర్ గారు, సాండోస్ లాంటి కంపె నీకి ఫార్మాసిటీ అద్భుతమైన పెట్టుబడి గమ్యస్థానంగా ఉంటుందని కేటీఆర్ తెలిపారు.

హైదరాబాద్ ఫార్మాసిటీలో తమ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని కంపెనీకి విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ నగరంలో తమ గ్లోబల్ క్యాపబిలిటీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన ప్రతినిధి బృందం, హైదరాబాద్ నగరంలో ఉన్న లైఫ్ సైన్సెస్ అనుకూల అంశాలే ఇందుకు ప్రధాన కారణమని తెలిపింది. ఇప్పటికే తమ గ్రూప్ సంస్థ నోవార్టిస్ హైదరాబాద్ కేంద్రంగా భారీ ఎత్తున కార్యకలాపాలను నిర్వహిస్తున్నదని, తద్వారా ప్రపంచవ్యాప్తంగా ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకువచ్చే పరిశోధనలను ఇక్కడి నుంచి నిర్వహిస్తున్న విషయాన్ని ప్రస్తావించింది. ఇప్పటికే తమ సంస్థ వెయ్యికి పైగా మాలిక్యుల్స్ ని కలిగి ఉన్నదని, దాదాపు పది బిలియన్ డాలర్ల ఆదాయాన్ని అర్జిస్తున్నదని, హైదరాబాద్ కేంద్రంగా తమ కంపెనీ విస్తరణ, తమ భవిష్యత్తు ప్రణాళికలకు అనుకూలంగా ఉంటుందన్న ఆశాభావాన్ని కంపెనీ ప్రతినిధి బృందం వ్యక్తం చేసింది. తమ కంపెనీ కార్యకలాపాలకు భవిష్యత్తు ప్రణాళికలకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యంగా మంత్రి కే తారకరామారావు గారు అందిస్తున్న సహాయ సహకారాల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపింది.



---

## కరెంటు కోతలు ఎత్తివేసి పగటిపూట వ్యవసాయానికి

# విద్యుత్ సరఫరా చేయాలి

**పంటల బీమా, రుణమాఫీ, అమలు చేయాలి**

**తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం ఆర్డీవో కార్యాలయం నుంచి నూతన కలెక్టరేట్ వరకు రైతులు భారీ ప్రదర్శన**

**కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా, వినతి**

ఖమ్మం,కెరటం న్యూస్

కరెంటు కోతలు ఎత్తివేసి పగటిపూట నిరంత రాయంగా విద్యుత్ సరఫరా చేసి ఎండిపో తున్న పంటలను కాపాడాలని, తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర పంటల బీమా పథకం ప్రవేశపెట్టాలని రైతు రుణమాఫీ అమలు చేయాలని, వైరస్ వేరుకుల్లుడుతో నష్టపోయిన మిర్చి రైతులకు ఎకరాకు లక్ష రూపాయల పరిహారం అందించాలని, పత్తి ధర క్వింటాళ్లకు 12000 రూపాయలు నిర్ణయించి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని , సాగర్ జలాలు సరఫరాలో వారాబంధి సడలించి ఆయకట్టు చివర భూములకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం వందలాది మంది రైతులు ఖమ్మం ఆర్డీవో కార్యాలయం నుంచి నూతన కలెక్టరేట్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు, అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలం గాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు ఖమ్మం జిల్లా కార్య దర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో యాసంగి సీజన్ లో లక్ష ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు అయింది అని వరి, మిర్చి పంటలు వచ్చి పోయే కరెంటుతో ఎండిపోతున్న గత పది రోజులుగా ప్రభుత్వం స్పందించడం లేదని మరోవైపు ట్రాన్స్ కో, జెన్ కో సిఎండి ప్రభాకరరావు త్రిఫేజ్ విద్యుత్ సరఫరా లో నియంత్రణ చేస్తామని, రైతులు వినియెగించే ఆటో స్టార్టర్లు తీసివేయాలి ఏకపక్షంగా ప్రకటన చేయడం పుండు మీద కారం చల్లినట్లు ఉందని అన్నారు, ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయంకు 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ప్రకటించారు దానికి పూర్తి విరుద్ధంగా సిఎండి ప్రభాకరరావు ప్రకటన ఉందని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలి డిమాండ్ చేశారు.



ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నున్నా నాగేశ్వరరావు జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ ఉపాధ్యక్షులు తాతా భాస్కర రావు, వాసిరెడ్డి ప్రసాద్ సహాయ కార్యదర్శులు చింత నిపు చలపతిరావు ఎస్కే మీరా, దుగ్గి కృష్ణ, శీలం పకీరమ్మ, బిక్కసాని గంగాధర్, భూక్యా లక్ష్మా, తూళ్ళూరి రమేష్, చెరకు మల్లి కుటుం బరావు, ఉమా, సుదర్శన్ రెడ్డి, సుంకర సుధాకర్ తోట నాగేశ్వరరావు, బట్టు పురుషోత్తం, మధు శీలం సత్యనారా యణ రెడ్డి ,ఐనాల రామలింగయ్య, వనమా చిన్న సత్యనారాయణ, తోటకూర వెంకట నర్సయ్య, రాజు, వజ్జా రామారావు బిగి రమేష్, మల్లెంపాటి రామారావు, మాధవరెడ్డి వందలాది మంది రైతులు పాల్గొన్నారు.

---



## వైభవంగా సీతారాంపురంలో అభయ అంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ

**కెరటం న్యూస్ జనవరి 31 దుమ్ముగూడెం**

దుమ్ముగూడెం మండలం, సీతారాంపురం గ్రామం లో సీతారాంపురం గ్రామ వాస్తవ్యులు గగినేని, శ్రీనివాసరావు శ్రీమతి భారతి దంపతులు , మురుగొండ, శివరామ కృష్ణ దంపతుల ఆర్థిక సహాయం తో నిర్మితమైన క్షేత్ర పాలకుడిగా గ్రామ రక్షకుడిగా భావించే అభయ ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ జరిపారు అనంతరం మంగళ వారం నాడు మాఘమాసం దశమి తిథి పురస్కరించుకుని కలస ప్రతిష్టాపన కార్యక్రమం, సకల దేవతా మండల దీపారాధన హెూమం, యంత్ర ప్రతిష్ట,విగ్రహ ప్రతిష్టాపన, హనుమాన్ చాలీసా, కార్యక్రమాలను అర్చకులు ధుడ్ల,రాఘవ శర్మ , యశ్వంత్ శర్మ,భేష్మాచార్యులు నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన సౌకర్యం కల్పించారు ఈ కార్యక్రమం లో గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి దర్శించుకొని పూజలు నిర్వహించారు

# కాంగ్రెస్‌తోనే ప్రజాసంక్షేమం

## మల్లు నందిని విక్రమార్క జాలిముడి గ్రామంలో హాత్ సే హాత్ జోడో యాత్ర ప్రారంభం





**వనం నాగయ్య, కెరటం న్యూస్**

మధిర నియోజకవర్గంలో హాత్ సే హాత్ జోడో యాత్ర ఈనెల 26న మల్లు భట్టి విక్రమార్క ఎర్రుపాలెం మండలం మామునూరు గ్రామంలో ప్రారంభించడం జరిగింది.. మధిర మండలంలో ఈరోజు జాలిముడి గ్రామంలో మధిర నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క హాత్ సే హాత్ జోడో యాత్రను ప్రారంభించడం జరిగింది. గ్రామంలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే పథకాలను, రాహుల్ గాంధీ గారి సందేశాన్ని ప్రజలకు వివరించారు రాహుల్ గాంధీ కరపత్రాన్ని పంచిపెట్టారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉచితంగా ఇందిరమ్మ ఇళ్లు, భార్యాభర్తలకు వృద్ధాప్య పింఛన్లు, వ్యవసాయానికి ఉచిత కరెంటు, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, 2 లక్షల ఉద్యోగాభర్తీ చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురంశెట్టి కిషోర్ ముదిగొండ మాజీ జడ్పిటిసి బుల్లెట్ బాబు మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధారా బాలరాజు జాలిముడి గ్రామ సర్పంచ్ పరికమల్ల ప్రభాకర్ ఉప సర్పంచ్ బొగ్గుల పద్మావతి సర్పంచులు పులిబండ్ల చిట్టిబాబు, మదార్ సాహెబ్ మధిర మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య మండల కిసాన్ సేన అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి, ముదిగొండ బీసీ సెల్ అధ్యక్షుడు పల్లపాటి కృష్ణయ్య మాజీ ఎంపీటీసీలు చిన్న సత్తి ఎల్లయ్య కందిమల్ల వీరబాబు ముదిగొండ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాంబాబు మధిర మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ, కరివేద రాంబాబు, ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రి జాలిముడి గ్రామ శాఖ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, దావీదు మరియు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు 24 గంటల కరెంట్ ఇవ్వాలి

## అడిషనల్ కంజెప్సన్ డిపాజిట్ (ఏసీడీ )పేరుతో విద్యుత్తు వినియోగదారులపై చార్జీలను రద్దు చేయాలి

**చింతకాని, కెరటం న్యూస్**

రైతులకు 24 గంటలు కరెంట్ ఇవ్వాలని, ఏసీడీ పేరుతో విద్యుత్ వినియోగదారులపై చార్జీలు రద్దు చేయాలని సీపీఐ అనుబంధ రైతు సంఘం ఆధ్వర్యంలో చింతకాని విద్యుత్ ఉపకేంద్రం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఈ ధర్నాను ఉద్దేశించి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు మాట్లాడుతూ అడిషనల్ కన్జక్షన్ బిల్లు పేరు పైఅదనపు చార్జీలను వినియోగదారులపై వసూలు చేసేందుకు ప్రభుత్వం అడ్వాన్స్ పేరుతో వినియోగదారుల భారాన్ని మోపుతుంది ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రజలపై పన్నులు వేయడమేమిటని ఆయన ప్రశ్నించారు .రాష్ట్ర మంత్రి కేటీఆర్ తెలంగాణలో రెప్పపాటు కూడా కరెంటు పోవట్లేదని ప్రగల్భాలు పలుకుతున్నారని 24 గంటలు ఉచితంగా విద్యుత్తు వ్యవసాయానికి అందిస్తామని హామీ ఇచ్చినప్పటికీ నిరంతరాయంగా విద్యుత్ సరఫరా కావడం లేదు అని అన్నారు . రాష్ట్రంలో ఉన్న 24 లక్షల వ్యవసాయ పంపు సెట్లు విద్యుత్తు సక్రమంగా అందకపోవడం తీవ్ర నష్టాలు గురవుతున్నారు రాష్ట్ర విద్యుత్ సంస్థ 33 వేల కోట్ల బకాయి తో కొనసాగుతున్నప్పటికీ ఇట్టి భారాన్ని ప్రజలపై మోపడం ఎంతవరకు సమంజసం అని అన్నారు 500 పైగా యూనిట్లు వినియోగించే వినియోగదారులపై ఏ సి డి చార్జీలు చెల్లించాలని ఉండగా ఇప్పుడు మూడు



యూనిట్లు వినియోగించే వినియోగదారులపై భారాన్ని పేద మధ్యతరగతి వారిపై మోపుతున్నది ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ స్వతంత్రంగా తీసుకోక ప్రభుత్వ నష్టాలను ,ప్రభుత్వ విధానాలు భాగంగా అమలు చేయడానికి పూనుకున్నది కావున అడిషనల్ కన్జక్షన్ బిల్లును ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేంద్ర రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్ర బాబు,దుసరి శ్రీరాములు, విజయమ్మ రైతు సంఘం నాయకులు పావులూరి మల్లికార్జున్, అబ్బురి మహేష్, దుసరి గోపాలారవు, కూచిపూడి రవి, కొల్లి రవి, వెంకట్నర్సయ్య,సత్యనారాయణ, ఆంజనేయులు, జాన్ తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో దళిత బంధుకు

# రూ.20వేల కోట్ల కేటాయించాలి



### ఇండ్లు ఇండ్ల స్థలాల కోసం ఫిబ్రవరి 9న చలో హైదరాబాద్ కు దళితులు తరలిరావాలి

### కేవిపిఎస్ డైరీని ఆవిష్కరించిన కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులులి ముత్తమాల ప్రసాద్, నందిపాటి మనోహర్

**ఖమ్మం,కెరటం న్యూస్**



గత సంవత్సరం దళితబంధు కోసం కేటాయించిన 17,700 కోట్ల రూ. లు విడుదల చేసి ఈ ఆర్థీక సంవత్సరంలో 20వేల కోట్ల రూపాయలు కేటాయించి ప్రతి నియోజకవర్గంలో 5 వేల మందికి దళిత బంధు అందజేయాలని, దళితులు పేదలకు ఇండ్ల స్థలాల సాధన కోసం ఫిబ్రవరి 9న చలో హైదరాబాద్ కు దళితులు తరలిరావాలని లికేవిపిఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముత్తమాల ప్రసాద్, నందిపాటి మనోహర్ లు పిలుపునిచ్చారు. లిమంగళవారం స్థానిక ఎన్నెస్పీ క్యాంప్ లోని మంచికంటి ఫంక్షన్ హాల్ లో జరిగిన కేవిపిఎస్ జిల్లాస్థాయి సమావేశంలో మహనీయుల జీవిత విశేషాలు, దళిత, గిరిజన చట్టాలు, జీవోలతో ముద్రించిన కెవిపిఎస్ డైరీని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితబంధు హైకోర్టు తీర్పు మేరకు రాజకీయ కతీతంగా అర్హుల ఓను అధికారుల ద్వారా ఎంపిక చేయాలన్నారు ఆన్లైన్ లో దరఖాస్తులు స్వీకరించి పార దర్శకంగా గ్రామసభలు నిర్వహించి అర్హులను ఎంపిక చేయాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం నియో జకవర్గ పరిధిలోని 5000 మందికి దళితబంధు ఇవ్వాలన్నారు. ఇందుకు గాను 20వేలకోట్ల రూపాయలు ఈ బడ్జెట్లో కేటాయిం చాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లస్థలాల కోసం బడ్జెట్ లో నిధులు కేటయించి 120 గజాల స్థలం ఇచ్చి 5లక్షల రూ లు ఇంటి నిర్మాణం కోసం ఇవ్వాలన్నారు. ఫిబ్రవరి 3న మున్సిపాలిటీ పరిధిలో ధర్నాలు ఫిబ్రవరి 9న చలో హైదరాబాద్ కు దళితులు తరలిరావా లన్నారు. రాష్ట్రంలో మతోన్మాద ఆర్ఎస్ఎస్ శక్తులు ఉద్రిక్తత పరిస్థితులు సృష్టిస్తున్నాయని వాటికి వ్యతిరేకంగా భావప్రకటన స్వేచ్ఛ పరిరక్షణ కోసం ఐక్యంగా కృషి చేయాలన్నారు. స్కాలర్ షిప్ ల కొరకు ఆన్లైన్ ధరఖాస్తు గడువు తేదీని పొడిగించి దళిత విద్యార్థులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కేవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు బొట్ల సాగర్,పాపిట్ల సత్యనారాయణ జిల్లా నాయకులు రెడపంగి ప్రకాష్, నకరికంటి చిరంజీవి, కుక్కల సైదులు, పి. నాగరాజు, గుమ్మడి భిక్షం, మిరియాల సారయ్య, గొర్రెముచ్చు శాంతయ్య, రాందాసు పాల్గొన్నారు.

## మధిర నియోజకవర్గంలో ఎల్లలు తెలియని కోట రాంబాబు..

# బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షునిపై విమర్శలా?

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

మధిర నియోజకవర్గం లో కనీసం ఎల్లలు తెలియని కోట రాంబాబు టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షున్ని విమర్శించే స్థాయి లేదని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బంక మల్లయ్య తీవ్రంగా విమర్శించారు మండలం పరిధిలోని కట్టకూరు గ్రామంలో బుధవారం సాయంత్రం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు ప్రజా సేవ చేయడం అంటే ఎన్నికల అప్పుడు ఏ పార్టీ వారు టికెట్ ఇస్తారని ఎదురుచూసి అవకాశవాదాన్ని బట్టి ఆ పార్టీలోకి వెళ్లడం కాదని హితవు పలి కారు బిఎల్ఎఫ్ అభ్యర్థిగా పోటీ చేసి ఎన్నికల చివరి గంటల్లో అతను ఎందుకు స్విచ్ ఆఫారో నియోజకవర్గ ప్రజలకు తెలుసని ఇది ఒక్క ఉదాహరణ చాలని ఘాటుగా విమర్శించారు ప్రజా సమస్యలపై పోరాట చరిత్ర ఒక్కటైన చూపాలని సవాల్ విసిరారు ఎన్నికలంటే



కేవలం డబ్బే కాదని అలా డబ్బు అయితే ఈ దేశానికి అంబానీ ఆధానిలు ఎప్పుడో ప్రధాన మంత్రులు కావాలని ఈ విషయాన్ని గుర్తెరిగితే మంచిద నిహితబోధ చేశారు టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని సంక్షేమ పథకాలని పార్టీ నాయకుల్ని విమర్శించే స్థాయి అర్హత రాంబాబుకు లేదన్నారు టిఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీ తాత మధుసూదన్ అన్ని వర్గాల పక్ష నాయకుడని కుల మతాలు కతీతంగా పార్టీని ఈ జిల్లాలో నడిపిస్తున్నారని ఇటీవల జరిగిన బీఆర్ఎస్ ఆవిర్భావ సభఅందుకు ఉదాహరణని మల్లయ్య అన్నారు టిఆర్ఎస్ పార్టీపై జిల్లా నాయకులు పై మం త్రులపై విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చ రించారు ఈ సమావేశంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెరుకుపల్లి బిక్షం నాయకులు రాంబాబు కుటుంబరావు నాగార్జున్ వేల్పుల ఉపేందర్ ధారా రాము దుర్గ ఉన్నారు.